విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం 5
శ్రీ సత్యసాయి
శనివారం 9 మే 2026

# ధర్మవరంలో శాశ్వత తాగునీటి పరిష్కారానికి భారీ అడుగు



ధర్మవరం, మే 8 (అనంత ప్రభ)

ధర్మవరం పట్టణ ప్రజలకు శాశ్వత తాగునీటి పరిష్కారం అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖామంత్రి మరియు ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ గారి ప్రత్యేక చొరవతో అమృత్ 2.0 పథకం కింద రూ.31.73 కోట్ల రూపాయలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతోవ్యయంతో మంజూరు చేయించారు. ఈ నిధులతో భారీ స్థాయి నీటి సరఫరా అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు మంత్రి కార్యాలయం పేర్కొంది. ధర్మవరం పట్టణ అభివృద్ధిపై మంత్రి సత్యకుమార్ యాదవ్ గారు ప్రత్యేక దృష్టి సారిస్తూ, ప్రజలకు నాణ్యమైన తాగునీరు అందించాలనే సంకల్పంతో ఈ ప్రాజెక్ట్‌ను ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించారని మంత్రి కార్యాలయం వివరించింది. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఆధునిక సాంకేతిక ప్రమాణాలతో ఈ ప్రాజెక్ట్ రూపుదిద్దుకుందని తెలిపింది. ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా చేపట్టనున్న ప్రధాన పనులను మంత్రి కార్యాలయం విపులంగా వెల్లడించింది.సి బి ఆర్ సమీపంలోని ఇన్టేక్ వెల్ వద్ద 17,460 ఎల్ పి ఎం సామర్థ్యంతో, 83 మీటర్ల హెడ్ కలిగిన రెండు అధునాతన వర్టికల్ టర్బైన్ పంప్ సెట్స్ ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొంది. అదేవిధంగా తమ్మాపురం వద్ద 17,460 ఎల్ పి ఎం సామర్థ్యంతో సెంట్రిఫంగల్ పంప్ సెట్స్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపింది. పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు రామ్‌నగర్-2లో 21 మీటర్ల ఎత్తుతో 1000 కే ఎల్సామర్థ్యమున్న ఆర్సిసి ఎలివేటెడ్ లెవెల్ సర్వీస్ రిజర్వాయర్ నిర్మించనున్నట్లు, శాంతినగర్‌లో 23 మీటర్ల ఎత్తుతో మరో 1000కే ఎల్సామర్థ్యమున్న ఇఎల్ఎస్ ఆర్ నిర్మించనున్నట్లు, అలాగే గిరిరాజ్ కాలనీలో 22 మీటర్ల ఎత్తుతో 1000 కే ఎల్ సామర్థ్యమున్న నీటి నిల్వ ట్యాంక్ నిర్మించనున్నట్లు మంత్రి కార్యాలయం వెల్లడించింది. ప్రస్తుతం ఉన్న వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను ఆధునీకరించి 10 ఎం ఎల్ డి సామర్థ్యంతో అత్యాధునిక వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ నిర్మించనున్నట్లు తెలిపింది. జోన్-2 కోసం ప్రత్యేకంగా అధిక సామర్థ్యమున్న పంప్ సెట్స్ ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొంది. ధర్మవరం పట్టణవ్యాప్తంగా 35,703 మీటర్ల మేర హెచ్ డి పి ఇ పైప్‌లైన్లు వేయనున్నట్లు మంత్రి కార్యాలయం వివరించింది. ఇందులో 110ఎఎ నుండి 250ఎఎ వరకు వివిధ పరిమాణాల పైపులు అమర్చనున్నట్లు తెలిపింది. అదేవిధంగా ప్రధాన పంపింగ్ లైన్ల కోసం 722 మీటర్ల మేర �iఃx ఖ9 పైపులు వేయనున్నట్లు పేర్కొంది. పైప్‌లైన్ పనులతో పాటు రోడ్ల పునరుద్ధరణ, వాల్వ్ చాంబర్లు, స్లూయిస్ వాల్వులు, ఎయిర్ వాల్వులు వంటి ఆధునిక సదుపాయాలు కూడా ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించింది. ప్రజలకు 24 గంటల పాటు నాణ్యమైన తాగునీటి సరఫరా అందించేందుకు ఆధునిక ాజాూణా మరియు ఆటోమేషన్ వ్యవస్థలను అమలు చేయనున్నట్లు మంత్రి కార్యాలయం తెలిపింది. రిజర్వాయర్లను పూర్తిస్థాయిలో ఆటోమేషన్ ద్వారా నియంత్రిస్తూ నీటి సరఫరాను మరింత సమర్థవంతంగా నిర్వహించనున్నట్లు పేర్కొంది. అలాగే +×ూ ఆధారిత మ్యాపింగ్, హైడ్రాలిక్ మోడలింగ్, వినియోగదారుల సర్వే, ఆస్తుల మ్యాపింగ్ వంటి ఆధునిక ప్రణాళికా సేవలను కూడా అమలు చేయనున్నట్లు వెల్లడించింది. మంత్రి సత్యకుమార్ యాదవ్ గారు ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధిని అత్యంత ప్రాధాన్యతగా తీసుకొని నిరంతరం ప్రభుత్వ స్థాయిలో కృషి చేసస్తున్నారని, అదే ఫలితంగా ఈ భారీ తాగునీటి ప్రాజెక్ట్ కార్యరూపం దాల్చుతోందని మంత్రి కార్యాలయం పేర్కొంది. ధర్మవరం పట్టణ ప్రజలకు భవిష్యత్‌లో నీటి సమస్యలు లేకుండా చేయాలనే లక్ష్యంతోనే ఈ ప్రాజెక్ట్‌కు ప్రత్యేక ప్రాధాన్యత కల్పించారని వివరించింది.

# ఫీజులు ఇవ్వకుండా విద్యార్థుల కు అన్యాయం చేస్తున్నా కూటమి ప్రభుత్వం



కూడేరు, మే 8 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా వైయస్ఆర్ విద్యార్థి భాగం జిల్లా ఉపాధ్యక్షుడు మంజునాథ్ రెడ్డి రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల సమస్య రోజు రోజుకు తీవ్రమవుతోందని, వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని అనంతపురం జిల్లా వైయస్ఆర్ విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు మంజునాథ్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా ఇంజినీరింగ్, డిగ్రీ, ఫార్మసీ, ఎంబీఏ, ఎంసీఏ, పీజీ తదితర కోర్సులు చదువుతున్న లక్షలాది మంది విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ మరియు స్కాలర్‌షిప్ బకాయిలు ఇంకా విడుదల కాలేదన్నారు. గత ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రతి ఏడాది వేల కోట్ల రూపాయలు విడుదల చేసి ఉన్నత విద్యకు భరోసా కల్పించిందన్నారు. కానీ ప్రస్తుతం కూటమి ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తోందని మంజునాథ్ రెడ్డి విమర్శించారు.రాష్ట్రంలో సుమారు 14 లక్షలకుపైగా విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకంపై ఆధారపడి ఉన్నారన్నారు. గత బకాయిలతో కలుపుకుని 10,700 కోట్ల రూపాయలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని పేర్కొన్నారు. కళాశాల యాజమాన్యాలు ఫీజులు చెల్లించాలంటూ ఒత్తిడి తెస్తూ హాల్ టికెట్లు నిలిపివేయడం, సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం, పరీక్షలకు అనుమతించకపోవడం వంటి చర్యలకు పాల్పడుతున్నాయని తెలిపారు.విద్యార్థి భాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవీన్ రెడ్డి మాట్లాడుతూ. పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు అప్పులు చేసి చదువుకుంటున్న పరిస్థితిలో ప్రభుత్వం బకాయిలు విడుదల చేయకపోవడం అన్యాయమన్నారు. “విద్యకు ప్రాధాన్యం” అంటూనే విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడటం కూటమి ప్రభుత్వ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు.అంతేకాకుండా గతంలో జగనన్న ప్రభుత్వం అమలు చేసిన పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానం వల్ల వేలాది మంది విద్యార్థులు ఉన్నత విద్యను కొనసాగించగలిగారని గుర్తు చేశారు. ఇప్పుడు ఆ వ్యవస్థను బలహీనపరచడం వల్ల గ్రామీణ మరియు పేద విద్యార్థుల చదువులు మధ్యలోనే ఆగిపోయే ప్రమాదం ఏర్పడిందన్నారు.అందువల్ల వెంటనే పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని, ఫీజుల పేరుతో వేధింపులకు పాల్పడుతున్న కళాశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడితే రాష్ట్రవ్యాప్తంగా వైయస్ఆర్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు

# పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం, ప్రజలకు త్రాగు నీటి కష్టాలు






- గ్రామస్తులకు తీవ్ర త్రాగునీటి ఎద్దడి
- ట్యాంకు నుండి పురుగులు పాచి సరఫరా అవుతున్న వైనం
- ప్రజలకు శాపంగా మారిన త్రాగు నీరు

కూడేరు, మే 8 (అనంత ప్రభ)

కూడేరు మండలం చోళసముద్రం పంచాయతీ జయపురం గ్రామం నందు గత వారం పది రోజులుగా త్రాగు నీరు సరిగా సరఫరా కాక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామంలో చూడడానికి మాత్రమే ట్యాంకులు కనిపిస్తుంటాయి. కానీ తాగడానికి నీరు ఎప్పుడు వస్తాయో,కూడా తెలియని అయోమయ పరిస్థితి. వేసవిలో తీవ్ర నీటి ఎద్దడి ఉన్నప్పటికీ పంచాయతీ అధికారులకు మాత్రం త్రాగునీటి సమస్య అసలు పట్టడం లేదు. పంచాయతి అధికారులకు మాత్రం గ్రామాల్లో ట్యాంక్ కనిపిస్తే చాలు నీరు సరఫరా అవుతున్నాయనే భ్రమలో ఉన్నారే తప్ప ప్రజలకు ఎక్కడ కూడా సరిగా త్రాగునీరు సరఫరా కావడం లేదు. గ్రామాల్లో ట్యాంక్ ఉంటే సరిపోతుందా గ్రామ ప్రజల జనాభా ఎంత ఉంది, (వృధా నీటితో సహా కలుపుకొని) ఎంత నీరు ప్రజలకు అవసరం అవుతుందని,అనే అంచనాలు లేకుండా పంచాయతి అధికారులు వ్యవహరిస్తున్న తీరు గ్రామ ప్రజల కు త్రాగునీటి శాపంగా మారింది. ట్యాంకులు అరకొరగా నీరు వచ్చినా ట్యాంక్ నుండి సరఫరా అయ్యే నీటిలో పురుగులు, పాచి శుభ్రం లేని నీటితో గ్రామ ప్రజల ఆరోగ్యాలు దెబ్బ తింటున్నా, పంచాయతి అధికారులకు మాత్రం నిమ్మకు నీరేత్తినట్టు వ్యవహరిస్తున్నారు, పంచాయతీ అధికారులు ఉండే సొంత గ్రామాల్లో తాగడానికి నీరు ఇలానే అపరిశుభ్రంగా ఉండే నీరు సరఫరా అవుతున్నాయా, మరి పంచాయతీ అధికారులు ఎందుకు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు పంచాయతీ అధికాలను ప్రశ్నిస్తున్నారు. కొంతమంది అయితే ఏకంగా పొలాల్లోకి వెళ్లి మీరు తెచ్చుకుంటున్నారు. ఇంత జరుగుతా ఉన్నా పంచాయతీ అధికారులు కనీసం ఎండాకాలంలో గ్రామాలను పర్యవేక్షించిన పాపను పోలేదని స్థానిక ప్రజల వాపోతున్నారు. మరి ఉన్నత అధికారులేము వేసవిలో త్రాగునీటి ఎద్దడి ఎక్కడ రాకుండా చూసుకోవాలిని పలు మీటింగ్ లు పెట్టి ఊదర కొడతా ఉన్నారే తప్ప క్షేత్రస్థాయిలో పంచాయతీ అధికారులు మాత్రం ప్రజలకు తాగునీటి అవసరాలు తీర్చలేకపోతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరి ఆర్డబ్ల్యూఎస్ అధికారులు మాత్రం అధికారులు ఆఫీస్ కే పరిమితమై గ్రామాల్లో జనాభా ప్రాతిపదికన ఎంత నీరు అవసరం అవుతుంది. నూతన పైప్ లైన్ ఏమైనా అవసరమవుతుందా అంచనా లేకుండా వ్యవహరిస్తున్నారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు ఉత్తుత్త నివేదికను పంపి గ్రామాల్లో అంతా సక్రమంగా నీరు వస్తున్నాయని ఎక్కడ త్రాగునీటి సమస్య లేదని వాట్సప్ గ్రూపులో ఫోటోలు పెట్టి అధికారుల మెప్పు పొందుతున్నారే కానీ ప్రజలకు త్రాగునీటి కష్టాలు మాత్రం తప్పడం లేదు.తీరా వేసవి దాటిపోయిన తర్వాత రికార్డులు చూస్తే మాత్రం కొత్త కొత్త పనులకు బిల్లులు చేసినట్టుగా చిన్న పనికి కూడా పెద్దగా బిల్లు చేసినట్టుగా రికార్డులు స్పష్టంగా కనిపిస్తుంటాయి

# పలు వివాహ వేడుకలకు హాజరైన బాలా రమేష్ బాబు





యాడికి, మే 8 (అనంత ప్రభ)

యాడికి మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలా రమేష్ బాబు శుక్రవారం మండలంలోని పలు వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. యాడికి మండల కేంద్రములోని రామస్వామి గుడి వీధికి చెందిన మాదాసు నాగభూషణం ఆహ్వానం మేరకు యాడికిలోని శ్రీ చౌడేశ్వరి దేవి కళ్యాణ మండపంలో నిర్వహించిన వారి కుమారుడు హరినాథ్ బాబు చంద్రశ్రీ వివాహ వేడుకలో పాల్గొన్నారు. యాడికి మాజీ జడ్పీటీసీ వెన్నపూస వెంకటరామిరెడ్డి ఆహ్వానం మేరకు అనంతపురంలోని జీఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన వారి కుమారుడు ధనుంజయ రెడ్డి స్నిగ్ధ రెడ్డి వివాహానికి హాజరై ఆశీర్వదించారు. యాడికి మండలం కత్తిమానుపల్లె గ్రామానికి చెందిన సానిక రవీంద్రనాథ్ రెడ్డి ఆహ్వానం మేరకు రావి వెంకటంపల్లిలోని ఆంధ్ర నాంచారమ్మ కళ్యాణ మండపంలో జరిగిన కళ్యాణి ధనుంజయ రెడ్డి వివాహ వేడుకలో పాల్గొన్నారు. పెద్దవడుగూరు మండలం కోనాపురం గ్రామానికి చెందిన మాతాకు గంగన్న ఆహ్వానం మేరకు కోనాపురంలో నిర్వహించిన కార్తీక్ సాయి దివ్య వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా రాయలచెరువు గ్రామానికి చెందిన కీ.శే. రమేశ్ రెడ్డి కుమార్తె పూజిత రెడ్డి మనోజ్ కుమార్ రెడ్డి వివాహ వేడుకకు తాడిపత్రిలోని బొజ్జయ్య కన్వెన్షన్ హాల్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో రాయలచెరువు రమణారెడ్డి, నగరూరు బ్రహ్మానందరెడ్డి, కలమడి రామ్మూర్తి, వేళ్ళబోయిన వెంకటేష్, కోడూరు సుబ్బారెడ్డి, దేరంగుల శివశంకర్, కరుణాకర్, ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# హిందీ సేవా సదన్ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు ముగింపు



యాడికి, మే 8 (అనంత ప్రభ)

అనంతపురంలోని హిందీ సేవాసదన్ భవనంలో హిందీ సేవాసదన్ ఆధ్వర్యంలో కేంద్రీయ హిందీ సంస్థాన్ ఆగ్రా ప్రాంతీయ కార్యాలయం హైదరాబాద్ సహకారంతో నిర్వహించిన హిందీలో ఆధునిక బోధనా పద్ధతుల శిక్షణా తరగతులు గురువారం ముగిశాయి. ఏప్రిల్ 25 నుంచి మే 8 వరకు నిర్వహించిన ఈ శిక్షణా కార్యక్రమంలో 60 మంది హిందీ ఉపాధ్యాయులు, హిందీ ప్రచారకులు పాల్గొన్నారు. ముగింపు సభకు కేంద్రీయ హిందీ సంస్థాన్ ఆగ్రా డైరెక్టర్ డా సునీల్ బాబురావు కులకర్ణి ఆన్‌లైన్ ద్వారా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డిప్యూటీ డీఈవో శ్రీనివాసరావు, హిందీ ప్రముఖులు డా కాశీభట్ల మురళీకృష్ణ విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు. కేంద్ర సహకార మరియు భూవిజ్ఞాన మంత్రిత్వ శాఖ హిందీ సలహాదారుడు ఎస్. గైబువల్లి, రీజనల్ డైరెక్టర్ డా భాస్కర్ కృష్ణాజీ దుబే తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ ఆధునిక బోధనా విధానాలపై నిర్వహించిన శిక్షణ ఉపాధ్యాయులకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. కొత్త బోధనా పద్ధతుల ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, భాష పట్ల ఆసక్తి పెంపొందుతుందని పేర్కొన్నారు. అనంతపురంలో శిక్షణా కార్యక్రమం నిర్వహించేందుకు కృషి చేసిన హిందీ సేవాసదన్ ప్రతినిధులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ హిందీ రచయిత్రి గంగిరెడ్డి విజయా మేరి రచించిన విజయా బాల పంచపది లాహిరీ పుస్తకాన్ని అతిథుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం శిక్షణ పొందిన ఉపాధ్యాయులకు కేంద్రీయ హిందీ సంస్థాన్ తరఫున సర్టిఫికెట్లు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో హిందీ సేవాసదన్ కన్వీనర్ ఇంతియాజ్, హిందీ శిక్షణార్థులు, హిందీ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడీ చిన్నారులతో వైభవ్ నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ



ఆదోని, మే 8 (అనంత ప్రభ)

ఆదోని నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కే. మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు పాండవగల్లు గ్రామంలో సత్యమ్మ, కే. భూపాల్ చౌదరి దంపతుల తనయుడు కే. వైభవ్ నాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో చిన్నారుల మధ్య ప్రత్యేకంగా నిర్వహించిన ఈ కార్యక్రమం ఆకట్టుకుంది. ఈ సందర్భంగా వైభవ్ నాయుడు అంగన్వాడీ కేంద్రంలోని దాదాపు 100 మంది చిన్నారులకు ఆటబొమ్మలను పంపిణీ చేశారు. చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి ఆనందంగా వేడుకలు జరుపుకున్నారు. చిన్నారులకు బహుమతులు అందజేయడంతో అంగన్వాడీ కేంద్రంలో సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో ఆదోని మండల సీడీపీఓ ఢిల్లీశ్వరి, తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు భూపాల్ చౌదరి, పట్టణ అధ్యక్షుడు బి. తిమ్మప్ప, మాజీ కౌన్సిలర్ వెంకటేష్, జయరాం, సతీష్, తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాండవగల్లు అయ్యన్న, కే. బసన్న, టీ. చిన్న అయ్యన్న, అశ్వత్ రెడ్డి, కే. బసవరాజు, టీ. నాగరాజు, కే. గోవిందు, జెల్లి రామాంజినేయులు, కే. వెంకటేష్, జె. పెద్ద అంజినేయులు తదితరులు పాల్గొన్నారు

## ఫ్రైడే డ్రై డే సందర్భంగా గర్భిణులకు ఆరోగ్య అవగాహన కార్యక్రమం



యాడికి, మే 8 (అనంత ప్రభ)

జిల్లా మలేరియా అధికారి డి. ఓబులు ఆదేశాల మేరకు యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ పరమేశ్వర్, డాక్టర్ సాయి సుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ (పీఎంఎస్ఎంఎ) కార్యక్రమం నిర్వహించి గర్భిణులకు వైద్య పరీక్షలు చేశారు. గర్భిణీలు ప్రసవ తేదీకి వారం ముందు ప్రభుత్వ ఆస్పత్రులకు వెళ్లి కాన్పులు చేయించుకోవాలని సూచించారు. అలాగే పాలు, గుడ్లు, ఆకుకూరలు, దానిమ్మ, ఆపిల్, ఖర్జూరం, అంజూర వంటి పౌష్టికాహారం తీసుకోవాలని వైద్యులు అవగాహన కల్పించారు. తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు గర్భిణులకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతపై వివరించారు. ఎండాకాలం నేపథ్యంలో ఉదయం 11 గంటలకల్లా పనులు ముగించుకుని ఇంటికి వెళ్లాలని, ఎక్కువగా ఎండలో తిరగరాదని సూచించారు. కార్యక్రమానికి హాజరైన గర్భిణులకు రాయలచెరవుకు చెందిన పారిశ్రామికవేత్త సీవీ రమణ రెడ్డి ఉచిత భోజన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ జుబేదా, పీహెచ్ఎన్ శోభకుమారి, ఫిమేల్ సూపర్వైజర్ మేరీ విజయ్ కుమారి, ఏఎన్ఎంలు, ఎంఎల్హెచ్పీలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## హరిస్వామికి సువర్ణకంకణంతో సన్మానం



యాడికి, మే 8 (అనంత ప్రభ)

యాడికి మండలం కమలపాడు పంచాయతీ పరిధిలోని శ్రీ కొత్త రాయుడు స్వామి దేవస్థాన అభివృద్ధికి విశేషంగా సహకరించిన ఆలయ ప్రధాన అర్చక కుటుంబానికి చెందిన హరి స్వామిని శుక్రవారం సాయంత్రం ఘనంగా సన్మానించారు. ధ్వజస్తంభ పునర్నిర్మాణం, విగ్రహాల ప్రతిష్టాపన, ఆలయ అభివృద్ధి కార్యక్రమాలకు సేవలందించిన సందర్భంగా శ్రీ లక్ష్మీ భూదేవి సమేత చెన్నకేశవ స్వామి, శ్రీ లక్ష్మీ కొత్త రాయుడు స్వామి ఆలయ భక్తుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. తరతరాలుగా స్వామివారి సేవలు, పూజా కైంకర్యాలు నిర్వహిస్తున్న ఆలయ ప్రధాన అర్చకుడు ఆలూరు రామస్వామి కుమారుడు హరిస్వామికి సువర్ణ కంకణం, దుశ్యాలువ, పట్టు వస్త్రాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం యాడికి పెద్దమ్మ తల్లి దేవస్థానం నుండి చెన్నకేశవ స్వామి దేవస్థానం వరకు మంగళ వాయిద్యాల నడుమ భక్తులు ఊరేగింపుగా వెళ్లారు. ఈ కార్యక్రమంలో చెన్నకేశవ స్వామి, కొత్త రాయుడు స్వామి, పెద్దమ్మ తల్లి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## నేడు తాడిపత్రి, యాడికి మండలాల్లో విద్యుత్ అంతరాయం

యాడికి, మే 8 (అనంత ప్రభ)

తేరన్నపల్లి 220 కెవిఎ సబ్‌స్టేషన్‌లో నిర్వహణ, మరమ్మత్తు పనులు చేపట్టనున్న నేపథ్యంలో నేడు ఉదయం 6 గంటల నుంచి సుమారు 11 గంటల వరకు తాడిపత్రి పట్టణం, రూరల్ ప్రాంతాలు మరియు యాడికి మండలంలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ఈ పనుల కారణంగా తాడిపత్రి పట్టణంలోని పలు ప్రాంతాలు, గ్రామీణ పరిధిలోని గ్రామాలు, యాడికి మండలంలోని అనేక ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడే అవకాశం ఉందన్నారు. ప్రజలు ముందస్తుగా అవసరమైన ఏర్పాట్లు చేసుకుని విద్యుత్ శాఖకు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు

## గాలివాండ్లపల్లి గ్రామ శివారులో జూదం నిర్వహిస్తున్న వారిపై తలుపుల పోలీసుల దాడి




పుట్టపర్తి , మే 8 (అనంత ప్రభ)

జిల్లా ఎస్పీ గారి ఆదేశాలతో, కదిరి డిఎస్పి శివన్నారాయణ స్వామి గారి పర్యవేక్షణ లో తలుపుల పోలీస్ స్టేషన్ ఎస్ఐ చెన్నయ్య ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది గాలివాండ్లపల్లి గ్రామ శివారులో జూదం ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు ప్రత్యేక దాడులు నిర్వహించారు.

ఈ దాడుల్లో జూదంలో పాల్గొన్న పలువురిని అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి మొత్తం రూ. 25,500 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ చెన్నయ్య తెలిపారు .

జూదం నిర్వహిస్తున్న నిర్వాహకుడిని కూడా అదుపులోకి తీసుకొని, కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.

ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, మండలంలో ఎక్కడైనా జూదం , ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు తమ గ్రామాలలో అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

## పీఏ వీఆర్ రైట్ కెనాల్ పూడికతీత పనులను పరిశీలించిన డ్రామా పిడి సలీం భాష




కూడేరు, మే 8 (అనంత ప్రభ)

కూడేరు మండల పరిధిలోని జల్లిపల్లి గ్రామపంచాయతీ నందు ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పిఏబిఆర్ రైట్ కెనాల్ లో పూడికతీత పనులను శుక్రవారం రోజున డ్రామా పిడి సలీం బాషా క్షేత్రసాయిలో సందర్శించి జరిగిన పనులకు సంబంధించిన మస్టర్ లను వెరిఫికేషన్ చేయడం జరిగింది. అలాగే కూడేరు మండలం ఉపాధి సిబ్బందితో ఉపాధి హామీ పథకంలో చేపడుతున్న పనులపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది. సమీక్షలో భాగంగా కూడేరు మండలమునకు 2500 మంది ఉపాధి కూలీలు ప్రతిరోజు పనికిరావాలని టార్గెట్ ఇవ్వడం జరిగినది. ఈ టార్గెట్ కు అనుగుణంగా ప్రతి గ్రామపంచాయతీలో లేబర్ మోబిలైజేషన్ చేసి ఎక్కువమంది పనికొచ్చే విధంగా చర్యలు చేపట్టాలని, కూలీలకు ఎక్కువ పని దినాలను కల్పించాలని ఆదేశాలు జారీ చేసి ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో పోలేరయ్య , ఇరిగేషన్ ఏఈ సుధాకర్ , ఈసీ రాజేష్ కుమార్ , సాంకేతిక సహాయకులు, కంప్యూటర్ ఆపరేటర్లు, టి ఏ లు కోమల మరియు అనిల్ కుమార్ మరియు సంబంధిత గ్రామపంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు

## హ్యూమన్ రైట్స్ కర్నూలు జిల్లా చైర్మన్‌గా పందికోన ఈరన్న నియామకం - రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాధుగుండు ఈరన్న వెల్లడి



ఎమ్మిగనూరు, మే 8 (అనంత ప్రభ)

కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు పట్టణంలోని గాంధీనగర్‌లో ఉన్న యు.యు. శ్రీనివాసులు కార్యాలయంలో హ్యూమన్ రైట్స్ ఉ ఆఫెన్స్ కంట్రోల్ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాధుగుండు ఈరన్న మాట్లాడుతూ, హ్యూమన్ రైట్స్ కర్నూలు జిల్లా చైర్మన్‌గా పందికోన ఈరన్నను నియమించినట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన జిల్లా చైర్మన్ పందికోన ఈరన్న మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించిన మానవ హక్కుల పరిరక్షణే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ముఖ్యంగా మహిళల భద్రత, మహిళా హక్కుల పరిరక్షణతో పాటు సమాజంలోని ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడుతామని పేర్కొన్నారు. అలాగే సామాజిక న్యాయం, మానవ హక్కుల పరిరక్షణ కోసం ప్రజలకు అండగా నిలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యు.యు. శ్రీనివాసులు, గిడ్డయ్య, యు.జి. అల్లప్ప తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడీ చిన్నారులతో వైభవ్ నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ




ఆదోని, మే 8 (అనంత ప్రభ)

ఆదోని నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కే. మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు పాండవగల్లు గ్రామంలో సత్యమ్మ, కే. భూపాల్ చౌదరి దంపతుల తనయుడు కే. వైభవ్ నాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో చిన్నారుల మధ్య ప్రత్యేకంగా నిర్వహించిన ఈ కార్యక్రమం ఆకట్టుకుంది. ఈ సందర్భంగా వైభవ్ నాయుడు అంగన్వాడీ కేంద్రంలోని దాదాపు 100 మంది చిన్నారులకు ఆటబొమ్మలను పంపిణీ చేశారు. చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి ఆనందంగా వేడుకలు జరుపుకున్నారు. చిన్నారులకు బహుమతులు అందజేయడంతో అంగన్వాడీ కేంద్రంలో సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో ఆదోని మండల సీడీపీఓ ఢిల్లీశ్వరి, తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు భూపాల్ చౌదరి, పట్టణ అధ్యక్షుడు బి. తిమ్మప్ప, మాజీ కౌన్సిలర్ వెంకటేష్, జయరాం, సతీష్, తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాండవగల్లు అయ్యన్న, కే. బసన్న, టీ. చిన్న అయ్యన్న, అశ్వత్ రెడ్డి, కే. బసవరాజు, టీ. నాగరాజు, కే. గోవిందు, జెల్లి రామాంజినేయులు, కే. వెంకటేష్, జె. పెద్ద అంజినేయులు తదితరులు పాల్గొన్నారు

## తాడిపత్రి 8 వ వార్డు పురపాలక ప్రాథమిక పాఠశాలలో సిడిపిఓ ఎస్. సాజిదా బేగం గారి ఆధ్వర్యంలో కిశోరి వికాసం కార్యక్రమము



తాడిపత్రి , మే 8 (అనంత ప్రభ)

ఈ రోజు తాడిపత్రి 8 వ వార్డు పురపాలక ప్రాథమిక పాఠశాలలో సిడిపిఓ ఎస్. సాజిదా బేగం గారి ఆధ్వర్యంలో కిశోరి వికాసం కార్యక్రమము జరిగినది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ ఎస్. సాజిదా బేగం గారు కిశోర బాలబాలికలకు విద్య, ఆరోగ్యం, పోషకాహారం, ఆత్మరక్షణ, రక్తహీనత, పరిశుభ్రత, ఫోక్సో చట్టం, బాల్య వివాహాల నిర్మూలన, వృత్తి విద్య, జీవనోపాధి వంటి అనేక అంశాల గురించి అవగాహన కల్పిస్తూ ముఖ్యంగా ఈ రోజు అంశం రక్తహీనత కారణాలు మరియు నివారణ గురించి అవగాహన కల్పిస్తూ వేగంగా పెరుగే కౌమార దశలో ఉన్నవారికి ఐరన్ లోపంతో కలిగే అనీమియా వల్ల శరీరంలో ఆక్సిజన్ సరఫరాకు అవసరమైన హిమోగ్లోబిన్ ఉత్పత్తి చేయడానికి తగినంత ఐరన్ లేకపోవడం వలన రక్తహీనత సంభవిస్తుంది. రక్తహీనత వలన అలసట, బలహీనత, పాలిపోయిన చర్మం వంటి లక్షణాలు కనబడతాయి. కావున రక్తహీనత నివారణకు ఐరన్ అధికంగా ఉండే ఆహారాలు ( మాంసం, గుడ్లు, ఆకుకూరలు, సిట్రస్ పండ్లు ), పరిశుభ్రత పాటించడం, నులిపురుగుల నివారణకు మందులు తీసుకోవడం మరియు క్రమం తప్పకుండా ఐరన్ మరియు ఫోలిక్ యాసిడ్ మాత్రలు తీసుకోవాలని తెలపడమైనది. అదేవిధంగా బాల్య వివాహాలు చేసుకోకుండా కేవలం చదువు మీద శ్రద్ధ చూపి మంచి ఉన్నత స్థాయికి ఎదగాలని, ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతూ ఉంటే 1098 కు సమాచారం అందించాలని బాలబాలికలకు సూచించారు. కార్యక్రమంలో మెడికల్ సిబ్బంది విద్యార్థులకు రక్త పరీక్ష చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రసూల్ బీ, సూపర్వైజర్లు,ఉమాదేవి, రామలక్ష్మి, నాగేశ్వరి, డాక్టర్ యశశ్వని, జి ఎం ఎస్ కె హేమలత, అఫ్రీన్, మెడికల్ సిబ్బంది నాగరత్న, ఏ ఎన్ ఎం ఈశ్వరమ్మ,అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్త మరియు విద్యార్థులు పాల్గొనడమైనది

## వలిమా వివాహ రి స్పెషల్ వధూవరులను ఆశీర్వదించిన బాణా నాగేశ్వర్ రెడ్డి





తాడిపత్రి , మే 8 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా తాడిపత్రి పట్టణంలోని నూర్ భాషా దూదేకుల సేవా సంఘం సెక్రెటరీ వి హుస్సేన్ పీరా ఆహ్వాన మేరకు కడప రోడ్ లో ఎస్ ఆర్ టి కన్వెన్షన్ లో దస్తగిరి,షేక్ రోషని వలిమా వివాహా రిసెప్షన్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన ఆంధ్రప్రదేశ్ హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ స్టేట్ సెక్రటరీ బాణా నాగేశ్వర్ రెడ్డి ఆయనతోపాటు నూర్ భాషా దూదేకుల సేవా సంఘం ప్రెసిడెంట్ కొండేకంటి డీకే హుస్సేన్ పీరా, దూదేకుల సేవా సంఘం గౌరవ అధ్యక్షులు ఆర్.టి.ఐ జిల్లా పూర్వ ఉపాధ్యక్షులు కొండేకంటి నబి రసూల్ , కొండే కంటి కులాయప్ప రామ్మోహన్ రెడ్డి, వెంకటేష్ ,కాకర్ల హుస్సేన్, హుసేన్, ఆర్టీసీ నబి సాబ్,వి నబీ దస్తగిరి, వి అమీన్ భాష , కాకర్ల పుల్లయ్య,, అబ్దుల్ రజాక్ బంధుమిత్రులు పాల్గొన్నారు

## హెచ్పిసిఎల్ గ్యాస్ గోడను పరిశీలించిన ఆర్డిఓ



కూడేరు, మే 8 (అనంత ప్రభ)

కూడేరు మండల పరిధిలోని కమ్మూరు గ్రామంలో హెచ్పిసిఎల్ గ్యాస్ కంపెనీ గోడౌను శుక్రవారం రోజున ఆర్ డి ఓ కేశవ నాయుడు పరిశీలించారు. అనంతరం గ్యాస్ గోడౌన్ యాజమాన్యతో మాట్లాడారు గ్యాస్ గోడౌన్ నందు ప్రతిరోజు ఎంత మేరకు రీడింగ్ అవుతుంది ఇంత మేరకు సరఫరా అవుతుందినే అంశాలపై మాట్లాడారు. గ్యాస్ గోడెన్ యాజమానులు సాధారణంగా మూడు సంవత్సరాలకు ఒకసారి రెన్యువల్ తో పాటు ఎన్ఓసి తీసుకోవాల్సి ఉంటుంది. అదే క్రమంలోనే గ్యాస్ గోడౌన్ సరఫరా అనుమతులకు సంబంధించి ఎన్ఓసీ కావాలని ఆర్డీవో కేశవ నాయుడు కోరారు

## వై.విశ్వేశ్వర రెడ్డి సతీమణికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ నాయకులు



కూడేరు, మే 8 (అనంత ప్రభ)

ఉరవకొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వైసిపి పార్టీ సమన్వయకర్త వై.విశ్వేశ్వర రెడ్డి సతీమణి భువనేశ్వరి పుట్టినరోజు వేడుకలను విశ్వేశ్వర రెడ్డి తన స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న వైస్ ఎంపీపీ దేవాంజనేయులు, వైసిపి యువజన విభాగం జిల్లా జనరల్ సెక్రెటరీ కే.మల్లి పూల గుచ్చాన్ని అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర ఆర్థిక మంత్రి



కూడేరు, మే 8 (అనంత ప్రభ)

కూడేరు తెలుగుదేశం పార్టీ మండల కన్వీనరు బోయ మురళి తనయుడు వివాహం ఎం వై ఆర్ ఫంక్షన్ హాల్ నందు శుక్రవారం రోజున అత్యంత వైభవంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వెంట చోళసముద్రం మాజీ సర్పంచ్ వడ్డే రమాదేవి భర్త రాజు, మండల తెదేపా నాయకులు వివాహ వేడుక కు హాజరయ్యారు. అనంతరం మంత్రి పయ్యావుల కేశవ్ నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## నూతన గృహ ప్రవేశానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్



ఆత్మకూరు, మే 8 (అనంత ప్రభ)

అనంతపురం పట్టణంలోని ఆత్మకూరు మండలం వడ్డిపల్లి గ్రామానికి చెందిన వై.యస్.ఆర్.సిపి నాయకులు నరసింహారెడ్డి నూతన గృహ ప్రవేశానికి శుక్రవారం రోజున రాప్తాడు మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి హాజరయ్యారు.



